సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370

# మన మాట

ప్రతి పదం ప్రజల పక్షం

TELANAGANA సంపుటి 7 సంచిక 207

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

గురువారం | 15 జనవరి | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



# ఆత్మబంధువు





**నిరుపేదల పాలిట వైద్య 'కిశోరం'**

**ఆరోగ్యకర సమాజానికి కంకణం**

**ఆరోగ్యం అత్యవసరం**

**అనారోగ్యం అన్నింటికీ అవరోధం**

**ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, కాలుష్యం**

**వీటికి చెక్ పెడుతూ తరచూ వైద్య శిబిరం**

ఆరోగ్య సమాజమే ప్రాధాన్యం అంటున్న బీకేఆర్ ఫౌండేషన్ తన జెండా కాంగ్రెస్, ఎజెండా హెల్త్ అంటోన్న బొంగునూరి కిషోర్ రెడ్డి ప్రజల ఆరోగ్యమే తనకు తొలి ప్రాధాన్యం.. అదే ఆయన జీవన ఆశయం. అవును. అందరూ ఆరోగ్యంగా ఉండాలి. ఆరోగ్యం లేకపోతే జీవితం స్తంభిస్తుంది. అనారోగ్యంతో బాధపడుతూ ఉంటే ఉద్యోగం సజావుగా చేయలేం.. కుటుంబాన్ని చూసుకోలేం. కలలు కంటూ ముందుకు సాగలేం. ఇదీ బీకేఆర్ ఎప్పుడూ చెప్పే మాట. వాస్తవం కూడా అలాగే ఉంది. ఈరోజుల్లో నగర జీవితం వేగంగా మారుతోంది. కాలుష్యం పెరుగుతోంది. ఆహారపు అలవాట్లు మారుతున్నాయి. అన్నింటా, అన్ని చోట్లా ఒత్తిడి పెరుగుతోంది. దీంతో చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకూ అందరినీ ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ఈ మారుతున్న సమాజంలో ప్రజల ఆరోగ్యాన్ని మొదటి ప్రాధాన్యంగా తీసుకునే నాయకులు ఎంతమంది? ఉంటారు. అని ప్రశ్నిస్తే.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఒక పేరు స్పష్టంగా వినిపిస్తుంది. ఆయనే బొంగునూరి కిషోర్ రెడ్డి. బీ.కే.ఆర్. ఫౌండేషన్ చైర్మన్. కాంగ్రెస్ పార్టీ నాయకుడు. పార్టీ మారకుండా.. తనది ఏకైక పార్టీ అని కాలర్ ఎగరేసుకొని చెప్పే రాజకీయ నాయకత్వానికి చిరునామా. ముఖ్యంగా చెప్పుకోవాల్సింది.. ఆయనకు పదవి లేకపోయినా ప్రజల కోసం పనిచేసే నాయకుడు.




## సేవకు పదవితో పనిలేదు

చాలామంది నేతలు ఎన్నికల సమయంలో మాత్రమే కనిపిస్తారు. హామీలు ఇస్తారు.. గెలిచినా, ఓడినా ఆ తర్వాత మళ్లీ ఎన్నికల సమయం దాకా కనిపించరు. కానీ, కిషోర్ రెడ్డి అలాంటి వారు కాదు. ఎవ్వరూ అడగకపోయినా, ప్రజల కష్టాలను తనవిగా భావించి ముందుకు వచ్చే మనసున్న మహా మనిషి. ''నిరంతరం ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలు తీరుస్తూ పేదలకు కార్పొరేట్



స్థాయి ఉచిత వైద్య సేవలు అందించడమే నా ఏకైక లక్ష్యం'' అంటారు బొంగునూరి కిషోర్ రెడ్డి.

## బీ.కే.ఆర్. ఫౌండేషన్ - ఆరోగ్యానికి భరోసా

ప్రజల ఆరోగ్యానికి శాశ్వత పరిష్కారం కావాలనే ఆలోచన నుంచే బి.కే.ఆర్. ఫౌండేషన్ ఆవిర్భవించింది. ఈ ఫౌండేషన్ ద్వారా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇప్పటికే 20కి పైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. గండి మైసమ్మ - డబుల్ బెడ్ రూమ్ కాలనీ, బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ, చంద్రశేఖర్ రెడ్డి కాలనీ, దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీ, సాయి పూజ



కాలనీ.. ఇలా చెప్పుకుంటూ పోతే.. బీకేఆర్ ఫౌండేషన్ నిర్వహించిన ఆరోగ్యశిబిరాల చిట్టా పెరుగుతూనే పోతుంది. ప్రతి ప్రాంతంలో జనరల్ చెకప్ తోనే ఈ వైద్య శిబిరాల్లో సరిపెట్టుకోరు. షుగర్, బీపీ చెకప్, గుండె సంబంధిత పరీక్షలు, స్కానింగ్ ఇలా ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రతీ పరీక్ష ఉచితంగా చేస్తారు. అవసరమైన వాళ్లకు మందులు ఫ్రీగా అందిస్తారు. పేదలకు ఆస్పత్రి అంటే భయం, ఖర్చు అంటే మరింత భయం, అలాంటి పరిస్థితుల్లో నిరుపేదలకు ఇంటి దగ్గరే వైద్య శిబిరాలు నిర్వహిస్తూ.. కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందించడం బీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కిషోర్ రెడ్డి ప్రత్యేకత.



# ఆపరేషన్లు.. వాటి వెంటే దీవెనలు




బిఆర్ కె ఫౌండేషన్ చైర్మన్ బొంగునూరు కిషోర్ రెడ్డి... ఐదు కార్పొరేట్ ఆసుపత్రులను ఒప్పించి తన వైద్య శిబిరాలకు అవసరమైన వైద్యుల సేవలను వినియోగించుకుంటున్నారు. ప్రజాసేవలో వారిని కూడా భాగస్వాములను చేస్తున్నారు. ప్రతివారం ఏదో ఒక బస్తీలో, ఏదో ఒక కాలనీలో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తారు. ఒక్కో క్యాంపులో కనీసం 500 మందికి వైద్య పరీక్షలు చేస్తారు. వైద్య శిబిరాల్లో పరీక్షలతోనే సరిపెట్టుకోకుండా.. అవసరమైన వైద్య చికిత్సలు, ఇంకా అవసరమైతే ఆపరేషన్లు కూడా ఫ్రీగా చేయిస్తారు. అలా.. ఇప్పటివరకు కనీసం వందమందికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయించారు. అలాగే.. 6 గురికి మోకాలు చిప్ప మార్పిడి ఆపరేషన్లు చేయించారు. అంతే కాదు.. 8 మందికి డిస్క్ ఆపరేషన్లనూ సొంత ఖర్చులతో చేయించారు. ఈ సేవలు పొందిన నిరుపేదలు కిషోర్ రెడ్డిని తమ పాలిట దేవుడిగా



అభివర్ణిస్తున్నారు. ఆయన కలకాలం చల్లగా ఉండాలని దీవిస్తున్నారు.

## అవసరార్థులకు ఆత్మబంధువు


బీకేఆర్ ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలు.. అందులోనూ ప్రధానంగా వైద్య సేవలు అందిస్తూ.. అందరి ఆదరాభిమానాలు చూరగొంటున్న బొంగునూరి కిషోర్ రెడ్డి అవసరార్థులకు ఆత్మబంధువుగా మారారు. మేము ఏది



అడగకుండానే మా ఆరోగ్యం గురించి ఒక కుటుంబ సభ్యుడిగా పట్టించుకుంటూ.. మా బాధలు తెలుసుకొని.. మా దగ్గరికే డాక్టర్లను తీసుకొచ్చి వైద్యం చేయిస్తున్న బొంగునూరి కిషోర్ రెడ్డి మా అందరికీ ఆత్మబంధువు అని ఎవరిని అడిగినా చెబుతున్నారు. చాలీచాలని జీతాలతో తమవి చిన్న చిన్న బ్రతుకులు అని, దగ్గరి బంధువులు, ఇంట్లో కుటుంబ సభ్యులు కూడా దవాఖానకు తీసుకుపోవడానికి లక్షల్లో ఖర్చు అవుతుందని భయపడే ఈ రోజులలో మాకు కిషోర్ రెడ్డి దేవుడి కంటే ఎక్కువ అని అంటున్నారు. సాధారణంగా అందరూ.. కనిపించే దేవుడు డాక్టర్ అంటారని.. ఆ డాక్టర్లనే మా దగ్గరికి తీసుకువచ్చి మాకు వైద్య సేవలు అందిస్తున్న మా ఆత్మబంధువు కిషోర్ రెడ్డి అని గర్వంగా చెబుతున్నారు.

## వైద్యమే కాదు.. ప్రజల సమస్యలు కూడా...

వైద్యం ఒక్కటే కాదు. కాలనీల్లోని డ్రైనేజీ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, రోడ్లు, వీధిదీపాలు ఇలా ఏ సమస్య వచ్చినా స్థానికులకు గుర్తొచ్చేది బొంగునూరి కిషోర్ రెడ్డి. ఎందుకంటే ఆయన దృష్టికి తీసుకెళ్తే సగం పని అయినట్లే.. ఆ పని పూర్తయ్యేదాకా వెంటపడి చేయిస్తారు. అందుకే వైద్య శిబిరాల సమయంలోనే ఆయన ప్రజలు చెప్పే మాటలు, సమస్యలు వింటారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్తారు. అవి పరిష్కారం అయ్యేదాకా పోరాడతారు.




"మీ సమస్యలు చెప్పండి, మీకోసం నేను ఉన్నా.." అనే భరోసా ఇస్తారు. అందుకే ఆ ప్రాంతంలోని **ప్రజలకు కూడా ఆయనంటే ఓ ధీమా.**


## విద్యకూ తనదైన చేయూత






నూతన సంవత్సరం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు నోట్ బుక్కులను పంపిణీ చేస్తారు కిషోర్ రెడ్డి. తన బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టే ఈ కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరింపజేయడం కిషోర్ రెడ్డి సేవా సంకల్పానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

## జనం గుండెల్లో యువ కిషోరం ఆరోగ్యమే సమాజం



పదవి లేకపోయినా, ప్రజలతో కలిసి నడిచే నాయకుడు. పార్టీ మార్పుల్లేని రాజకీయ జీవితం. సేవే లక్ష్యంగా పనిచేసే మనసు. అందుకే కుత్బుల్లాపూ ర్లో ప్రత్యేకంగా బహదూర్ పల్లి డివిజన్లో ఈ పేరు ఇప్పుడు చర్చగా మారుతోంది. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్ అభ్యర్థిగా బొంగునూరి కిషోర్ రెడ్డి పేరు ప్రజల్లో ఆశను కలిగిస్తోంది ఆరోగ్యంగా ఉన్న సమాజంతోనే నిజమైన అభివృద్ధి అంటారు కిషోర్ రెడ్డి. రోడ్లు కావాలి, భవనాలు కావాలి, కానీ వాటికన్నా ముందు ఆరోగ్యంగా ఉండే మనిషి కావాలి.. అంటారాయన. ఆరోగ్య సమాజానికి బాటలు వేసే నాయకత్వం ఇప్పుడు నియోజకవర్గానికి అవసరం అంటున్నారు అక్కడి ఓటర్లు. ఆరోగ్యాన్ని అజెండాగా, సేవను సిద్ధాంతంగా, ప్రజలనే కుటుంబంగా భావించే బొంగునూరి కిషోర్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రాంతానికి ఒక భరోసా అని చెప్పారు.

అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405

